# కొత్తూరుకు కొత్త అసెంబ్లీ?

- **మారనున్న రంగారెడ్డి రాజకీయ సమీకరణాలు!**
- **పాత కోటలకు బీటలు!**

**7**

ప్రస్తుత నియోజకవర్గాల రూపురేఖలు తారుమారు కావడం ఖాయం అన్న అభిప్రాయం బలపడుతోంది.ముఖ్యంగా షాద్‌నగర్ పరిధిలో రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారబోతుందన్న చర్చ జోరందుకుంది.





DD9 వార్త

తెలుగు దినపత్రిక

శుక్రవారం 17-04-2026







# అక్రమ వ్యాపార డబ్బాల తొలగింపులో వివక్ష ఎందుకు?

- కొన్ని డబ్బాలనే తొలగించడంలో మర్మమేమిటో
- నెక్నాపూర్ ఫ్లోటిలా, ఫ్రెండ్స్ కాలని, లక్ష్మీనరసింహ దేవాలయం వద్ద డబ్బాలను ఎందుకు తొలగించలేదు?
- రాజకీయ వత్తిళ్లకు తలొగ్గారా అంటూ,అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు

**2**

మణికొండ డివిజన్ పరిధిలోని నేక్నాంపూర్ ప్రాంతంలో గత రెండు రోజులుగా నార్సింగి మున్సిపల్ అధికారులు రోడ్డు విస్తరణలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్ల పక్కన ఉన్న పలు అక్రమ డబ్బాలు, తోపుడు బండ్లను తొలగించారు.అయితే ఈ చర్యల్లో వివక్ష ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫ్రెండ్స్ కాలనీ రోడ్డుపై, నేక్నాంపూర్ ఫ్లోటిలా అపార్ట్ మెంట్ ఎదురుగా ఉన్న డబ్బాలు, అలాగే ఫ్రెండ్స్ కాలనిలో ఉన్న డబ్బాలను ఎందుకు తొలగించలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అలాగే పుప్పాలగూడ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఎదురుగా ఉన్న డబ్బాలపై కూడా అధికారులు చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని అంటున్నారు.

రాజేంద్రనగర్ ఏప్రిల్ 16 డిడి 9 వార్త

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి



- శంషాబాద్ డివిజన్ లకు బీఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా
- రాచమల్ల జయసింహ నియామకం
- పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- అధికార పార్టీ అరాచకాలు ఎండగట్టాలి
- నియోజకవర్గ ఇన్చార్జ్ పట్లోళ్ళ కార్తీక్ రెడ్డి

**7**

రాజేంద్రనగర్ ఏప్రిల్ 16 డిడి 9 వార్త

రానున్న ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ళ కార్తిక్ రెడ్డి అన్నారు.

## ములుగుమార్కెట్ కమిటి చైర్మెన్ సేవలు ఎంతో గొప్పవి..!!



**6**

- మిషన్ సాయంతో బోల్తాపడిన డీసీఎం తొలగింపు..
- గాయపడిన డ్రైవర్ ను ఆసుపత్రికి తరలింపు...
- ట్రాఫిక్ జామ్ లేకుండా క్లియర్



**2**

అధికారుల నిర్లక్ష్యానికి బలి అయిన

## పారిశుద్ధ్య కార్మికుడు

- బాధితుడిని ఈఎస్ఐ ఆసుపత్రిలో పరామర్శించిన ఏఐటీయూసీ నాయకులు
- తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. యేసురత్నం,రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి



## వారాంతపు సంతల మూసివేతతో చిన్న వ్యాపారుల ఆందోళన

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 16 డిడి 9 వార్త**

మణికొండ ప్రాంతంలో వారాంతపు సంతలను మూసివేయడంతో చిన్న వ్యాపారులు ఉపాధి కోల్పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ ఆదాయంపై ఆధారపడే చిరు వ్యాపారులు ఈ నిర్ణయంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అంతేకాకుండా, ప్రజలకు వారాంతపు కూరగాయల మార్కెట్లు లేకపోవడంతో అవసరమైన సరుకులు సులభంగా అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు.ఈ సమస్యపై స్థానిక మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి ఇతర నాయకులు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రజల సమస్యలను వివరంగా తెలియజేయగా,ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా,అలాగే రోడ్లపై చెత్త వేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని వారాంతపు సంతలను నిర్వహించాలని సూచించారు.అదే విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తూ,డీసీ కృష్ణమోహన్ రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా,వ్యాపారులకు ఉపాధి కోల్పోకుండా సమన్వయంతో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## నిరుపేద గిరిజన విద్యార్థిని తల్లడి నవ్య జ్ఞాపికకు ఆర్థిక సహాయం

**వాజేడు ఏప్రిల్ 16 (డీడీ9 వార్త):-**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధి లోని పెద్ద గొల్లగూడెం ఆశ్రమ బాలికల గిరిజన ఉన్నత పాఠశాలలో చదువుకున్న తల్లడి నవ్య జ్ఞాపిక తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందింది. ఆమె ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు అదే పాఠశాలలో చదివి, 2022-2023 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సీ పరీక్షల్లో మండల్ టాపర్‌గా నిలిచింది.

తదుపరి విద్యను దేవరకొండ సీఓఈ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన నవ్య జ్ఞాపిక, 2024-2025 సంవత్సరంలో నిర్వహించిన నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, కరీంనగర్‌లోని చలిమేడ ఆనందరావు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ప్రస్తుతం ఆమె ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరం చదువుతోంది.

అయితే, నిరుపేద ఆదివాసీ కుటుంబానికి చెందిన ఆమెకు హాస్టల్ ఫీజు చెల్లించడంలో ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, పెద్ద గొల్లగూడెం పాఠశాల సిబ్బంది మరియు ప్రధానోపాధ్యాయులు, ఐటిడిఏ ఏటూర్ నాగారం డిప్యూటీ డైరెక్టర్ గౌరవ శ్రీ దబ్బగట్ల జనార్ధన్ రావు ఆధ్వర్యంలో రూ.50,000 ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇర్ప కేశవరావు, పూనెం రోజారాణి, పాయం తిరుపతమ్మ, పెండెకట్ల బుచ్చిబాబు, తోలెం క్రిష్ణయ్య, అట్టం రామారావు, కోడె భారతి, యాలం ఉమాదేవి, సోడె రాంబాబు, గుండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నవ్య జ్ఞాపిక వంటి ప్రతిభావంతులైన విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇర్ప కేశవరావు, పూనెం రోజారాణి, పాయం తిరుపతమ్మ, పెండెకట్ల బుచ్చిబాబు, తోలెం క్రిష్ణయ్య, అట్టం రామారావు, కోడె భారతి, యాలం ఉమాదేవి, సోడె రాంబాబు, గుండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యానికి బలి అయిన పారిశుద్ధ్య కార్మికుడు

- **బాధితుడిని ఈఎస్ఐ ఆసుపత్రిలో పరామర్శించిన ఏఐటీయూసీ నాయకులు**
- **బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసిన**
- **తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. యేసురత్నం,రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**







**రాజేంద్రనగర్ ఏప్రిల్ 16 డిడి 9 వార్త**

శేర్లింగంపల్లి మున్సిపల్ సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికుడు ప్రమాదానికి గురైన ఘటన అధికారుల నిర్లక్ష్యానికి ప్రతీకగా మారింది. కరెంటు షాక్‌తో తీవ్రంగా గాయపడిన కార్మికుడు ప్రస్తుతం సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. యేసురత్నం,రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి బాధితుడు ఎం.రాజశేఖర్‌ను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లింగంపల్లిలోని పాపిరెడ్డి కాలనీకి చెందిన రాజశేఖర్ (32) గత 11 సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడని తెలిపారు.అతనికి భార్యతో పాటు మూడు సంవత్సరాల కూతురు ఉందని వివరించారు.ఈ నెల 12న ఉదయం విధుల్లో భాగంగా పాపిరెడ్డి కాలనీ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాల్సిందిగా అధికారుల నుంచి ఆదేశాలు వచ్చినట్లు పేర్కొన్నారు. అయితే, ఫ్లెక్సీల తొలగింపు బాధ్యత ప్రత్యేక సిబ్బందికి చెందినదైనా,ఎలాంటి భద్రతా చర్యలు లేకుండా పారిశుద్ధ్య కార్మికుడిని ఈ పనికి పంపించడం తీవ్ర నిర్లక్ష్యంగా అభివర్ణించారు. సుమారు 20 అడుగుల ఎత్తులో ఉన్న కమాన్‌పై ఫ్లెక్సీలు తొలగించే సమయంలో సమీపంలోని విద్యుత్ వైర్లు తగిలి కరెంటు షాక్ గురైన రాజశేఖర్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో అతని కుడి కాలు విరిగింది.ఈ ఘటనపై మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించిన యూనియన్ నాయకులు,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భద్రతా పరికరాలు లేకుండా పని చేయించిన సంబంధిత అధికారిని సస్పెండ్ చేయాలని,బాధిత కార్మికుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వం భరించాలని కోరారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయకపోతే కార్మికులతో కలిసి ఆందోళనలకు దిగుతామని యూనియన్ నాయకులు హెచ్చరించారు.

# అక్రమ వ్యాపార డబ్బాల తొలగింపులో వివక్ష ఎందుకు?

- **కొన్ని డబ్బాలనే తొలగించడంలో మర్మమేమిటో**
- **నెక్నాపూర్ ఫ్లోటిలా, ఫ్రెండ్స్ కాలని, లక్ష్మీనరసింహ దేవాలయం వద్ద డబ్బాలను ఎందుకు తొలగించలేదు?**
- **రాజకీయ వత్తిళ్లకు తలొగ్గారా అంటూ,అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు**
- **చట్టం అందరికి సమానమే అంటున్న జనం**
- **పూర్తి స్థాయిలో డబ్బాలను తొలగించాలని డిమాండ్ చేస్తున్న ప్రజలు**



**రాజేంద్రనగర్ ఏప్రిల్ 16 డిడి 9 వార్త**

మణికొండ డివిజన్ పరిధిలోని నేక్నాంపూర్ ప్రాంతంలో గత రెండు రోజులుగా నార్సింగి మున్సిపల్ అధికారులు రోడ్డు విస్తరణలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్ల పక్కన ఉన్న పలు అక్రమ డబ్బాలు, తోపుడు బండ్లను తొలగించారు.అయితే ఈ చర్యల్లో వివక్ష ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫ్రెండ్స్ కాలనీ రోడ్డుపై, నేక్నాంపూర్ ఫ్లోటిలా అపార్ట్‌మెంట్ ఎదురుగా ఉన్న డబ్బాలు, అలాగే ఫ్రెండ్స్ కాలనిలో ఉన్న డబ్బాలను ఎందుకు తొలగించలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అలాగే పుప్పాలగూడ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఎదురుగా ఉన్న డబ్బాలపై కూడా అధికారులు చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని అంటున్నారు.ఈ డబ్బాలను ఉద్దేశ పూర్వకంగా మినహాయింపు ఇచ్చారా లేక అధికార పార్టీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధుల ఒత్తిడికి తలొగ్గరా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు నాయకుల అనుచరులు ఒక్కో డబ్బా నుంచి రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు నెలకు అద్దె వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. “చట్టం అందరికీ సమానమే అయితే ఈ ఎంపిక చర్యలు ఎందుకు.?” అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.వెంటనే పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుని అక్రమాలను తొలగించాలని, పక్షపాతం లేకుండా వ్యవహరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు భద్రత,,,, అందరి బాద్యత

- **రోడ్డుదాటెటప్పుడు చేసుకున్న ని దాటితే మంచిది,,,**
- **వేగంగా నడిపి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దు,,,**
- **మేడారం,,నార్లాపురం ఏరియలొ అందరికి అవగాహన,,,**
- **పస్రా సి ఐ దయకర్ సూచనలు,,**




**ఏటూరునాగారం క్రైం డి డి 9 వార్త ఏప్రిల్ 16**

రోడ్డుభద్రత అందరిభాద్యత అని పోలీసులు సూచనలు పాటించాలని సూచిస్తున్నారు మేడారం,,నార్లాపురం ఏరియలొ ఎస్సైకమలాకర్ ఆద్వర్యంలొ అవగాహన సదస్సులను నిర్వహించారు ఈకార్యక్రమానికిముఖ్య అతిథులుగా పస్రా సి ఐ దయకర్ హజరయ్యారు గ్రామస్తులకు,,ప్రయణికులకు సూచనలిచ్చారు ప్రతొక్కరు కూడ వాహనం నడిపెటప్పుడ జాగ్రత్తలు పాటించాలి రోడ్డు దాటెముందు అటు,ఇటు చూసరుకుని దాటితె ప్రమాదాలు రావన్నారు నిర్లక్షంగా దాటితె ఏదోకవాహనం డికొనిప్రాణాపాయం జరుగుతుంది మన కుటుంబం మనపై ఎన్నొ ఆశలు పెట్టుకుని ఉన్నారు, అని తెలిపారు ములుగు జిల్లాలో లీసు ఎస్పి ఆదేశాల మేరకు అన్ని ఏరియలలొ ఈ అవగాహన కలిగిస్తున్నట్లు తెలిపారు ముఖ్యంగా ఆటొడ్రైవర్లు పాటించాలని తెలిపారు,,





# సమర్ధవంతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు

- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం
- దివ్యాంగులకు మోటరైజ్డ్ వాహనాలు
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**డి డి 9 వార్త ములుగు టౌన్**

ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మల్లంపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన మండల సభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు పథకాల ప్రయోజనాల గురించి లబ్ధిదారులు స్వయంగా వారి మాటలలోనే అందరికీ తెలియజేయడం జరిగిందని అన్నారు

ప్రభుత్వం విద్య, సామాజిక భద్రత మహిళల ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మరిన్ని నూతన సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడుతుందని స్పష్టం చేశారు. గతంలో కేవలం హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకే మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేవారని, ఇప్పుడు ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. హైస్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు, ఉదయం పూట అల్పాహారం కూడా అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు దివ్యాంగులకు చేయూతను అందించాలనే లక్ష్యంతో ఇంటర్మీడియట్ చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు, వారి సౌకర్యార్థం మోటరైజ్డ్ వాహనాలను అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అనే నూతన పథకాన్ని ప్రవేశపెడుతుందని వెల్లడించారు రైతులు కేవలం వరిపైనే ఆధారపడకుండా, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే ఇతర పంటల సాగు వైపు దృష్టి సారించాలని, దీనివల్ల ఎరువుల వినియోగం తగ్గి భూసారం పెరుగుతుందని వివరించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ పంటపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, రైతులు కూడా దీనిపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా ఎకరానికి 40 వేల రూపాయల సబ్సిడీ అందిస్తుందని, ఒక్కసారి సాగు చేస్తే మొదటి దిగుబడి నుంచి 30 సంవత్సరాల వరకు స్థిరంగా, నికరంగా ఆదాయం వస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కల మధ్య ఖాళీ స్థలంలో అంతర పంటలుగా పప్పు దినుసులను కూడా సేద్యం చేసుకోవచ్చని, దానికి కూడా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని వివరించారు. ఇంచర్ల గ్రామ శివారులో ఎర్రిగట్టమ్మ వద్ద పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ దశలో ఉందని, దీని ద్వారా 300 మందికి ఉపాధి అవకాశాలు కలగడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ సేద్యం చేసిన రైతులు స్థానికంగానే తమ పంటను విక్రయించుకోవచ్చని పేర్కొన్నారు నూతన పథకాల ద్వారా విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు మల్లంపల్లి మండలంలో నూతన మార్కెట్ యార్డ్, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం మరియు పలు అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ కృపాకర్ , ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి ఎంపీఓ తాసిల్దార్ మండల స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

---

## ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల
# కొరతపై ఏఐటీయూసీ ఆగ్రహం

- రామగుండం ప్రాంతీయ ఆసుపత్రి సందర్శించిన ఏఐటీయూసీ నాయకులు
- మందులు, వైద్య సిబ్బంది కొరతపై తీవ్ర విమర్శలు
- స్పందించకపోతే దశలవారీ ఆందోళనలు హెచ్చరిక

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 16 (డిడి9 వార్త):**

ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఈరోజు సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ ఈ సందర్భంగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు అన్నారు. డాక్టర్లు ప్రిస్క్రిప్షన్ ఇచ్చినా మందులు లేకపోవడంతో రోగులు ప్రైవేట్ మెడికల్ షాపుల్లో అధిక ధరలకు కొనాల్సి వస్తోందని ఇది పేదలపై ఆర్థిక భారం మోపుతోందని విమర్శించారు.

ఆసుపత్రిలో స్పెషలైజ్డ్ డాక్టర్లు లేకపోవడం, టెక్నీషియన్లు కొరత, ఎక్స్‌రే, ఈసీజీ, అల్ట్రాసౌండ్ వంటి సేవలు సరిపడా అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. ఓపీ పెరిగినా సిబ్బంది కొరతతో సేవలు సరిగా అందడం లేదని పేర్కొన్నారు.

మందుల కొనుగోలు, సరఫరాలో అవినీతి జరుగుతుందని ఆరోపించిన నాయకులు, తప్పుడు ఇండెంట్ల పేరుతో ఆర్థిక దోపిడీ జరుగుతోందని విమర్శించారు. దీనిపై న్యాయ విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.



ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు, వైద్య సేవలు తక్షణమే అందుబాటులో ఉంచాలని, ఉచిత మరియు నాణ్యమైన వైద్యం ప్రతి పౌరుడికి హక్కుగా అమలు చేయాలని కోరారు. కార్పొరేట్ ఆసుపత్రుల కు లాభం చేకూర్చే విధానాలను వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దశలవారీగా నిరసనలు, ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో శనిగరపు తిరుమల, మతీనా, ముర్సాలీన్, శేఖర్, ఉస్మాన్, రసజ్ఞ, షేక్ మసూద్, రాజేశ్వరి, రవి, ఈదునూరి రమేష్, యాసర్ల శ్రీనివాస్, మొహమ్మద్ సాబీర్, వోలసాని రాజు కుమార్, కటకర వనిత, పాకలపాటి నాగమణి, శనిగరపు శేఖర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

---

# టఫ్ రాష్ట్ర సదస్సు విజయవంతం చేయండి

- మండల ప్రధాన కార్యదర్శి దేవేందర్

**మహాదేవపూర్ ఏప్రిల్ 16 ( డిడి 8 వార్త )**



తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ (టఫ్ ) రాష్ట్ర సదస్సు ను విజయవంతం చేయాలని టఫ్ మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి కలికోట దేవేందర్ ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు. ఈ నెల 18 న హైదరాబాద్ లో జరిగే ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర సదస్సుకు మండలం లోని ఉద్యమ కారులు అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం లో అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నాం కానీ, రాష్ట్ర ఏర్పాటు తరువాత ఉద్యమ కారులు కరివేపాకులుగా మారిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. . ఉద్యమకారుల కు పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు లాంటి సాధారణ కోరికలు కూడా నెరవేర్చు కోలేని స్థితిలో ఉద్యమ కారులు ఉన్నారని . రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మానవతా దృక్పతం తో స్పందించి ఉద్యమ కారుల న్యాయమైన కోరికల ను పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు . ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి భవన్ లో జరిగే ఈ సదస్సులో అనేక మంది ఉద్యమ కారులు పాల్గొంటున్నారని, పార్టీలకు అతీతంగా మండలం లోని ఉద్యమ కారులు భారీ సంఖ్యలో సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని ఆయన తెలంగాణ ఉద్యమ కారులకు పిలుపునిచ్చారు.

---



# రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన తెల్లం వరలక్ష్మి

- దుమ్ముగూడెం మండల సమస్యలపై వినతి పత్రం
- మంత్రి పొంగులేటి సానుకూల స్పందన

**ఏప్రిల్ 16 డిడి 9 వార్త దుమ్ము-గూడెం**

తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారంనాడు భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయం పనులను పరిశీలించేందుకు విచ్చేసిన సందర్భంగా దుమ్ముగూడెం మండల ప్రజల సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో పర్ణశాల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసేందుకు జనసముద్రం మధ్య అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ మంత్రిని కలిసి ప్రజల సమస్యలను వివరించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె దుమ్ముగూడెం మండలానికి సంబంధించిన పలు కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు ముఖ్యంగా పర్ణశాల గ్రామపంచాయతీకి ఇందిరమ్మ గృహాల మంజూరు పర్ణశాల దేవస్థానం వద్ద సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు మిషన్ భగీరథ నీటి సరఫరా పీహెచ్సీలో డాక్టర్ల కొరత కరకట్ట మరమ్మత్తులు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు మంజూరు కాలువల మరమ్మత్తులు మండల రహదారుల అభివృద్ధి దుమ్ముగూడెం చర్ల మండలాలకు కలిపి పర్ణశాల కేంద్రంగా ఫైర్ స్టేషన్ ఏర్పాటు వంటి అంశాలను ప్రస్తావించినట్లు వెల్లడించారు. ఈ సమస్యలను మంత్రి పొంగిలేటి సానుకూలంగా స్వీకరించి తక్షణ చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వరలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వరలక్ష్మిని చెల్లమ్మ బాగున్నావా అంటూ సంబోధించినట్లు తెలిపారు. అనంతరం వరలక్ష్మితో మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో తాను అండగా ఉంటానని వినతి పత్రంలో ప్రస్తావించిన అంశాలను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. మండల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి ఇబ్బందులు వచ్చిన వెనకడుగు వేయకుండా పనిచేస్తానని మండల అభివృద్ధి కట్టుబడి ఉంటానని వరలక్ష్మి తెలిపారు.



# ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సభ

**మహాదేవపూర్ ఏప్రిల్ 16 ( డిడి 9 వార్త )**

మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద గురువారం నాడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మండల స్థాయి గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి హాజరైనారు. గ్రామసభలో ప్రజలకు, లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఆరు గ్యారంటీ పథకాలపై అవగాహన కల్పించారు . స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కారం పై చర్చించారు . వివిధ శాఖల అధికారులు తమ యొక్క శాఖల, ప్రభుత్వ పథకాల వివరాలను తెలియజేశారు , రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు ఇతర పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల యొక్క సంఖ్యను ప్రకటించారు .ఈ సందర్భంగా నేతన్న భరోసా పథకం కింద మహదేవపూర్ మండలంలోని 148 మంది చేనేత కార్మికులకు నెలకు 2000 చొప్పున మూడు నెల లకు 3,72,000 రూపాయల ఆర్థిక సహాయం, 17 లక్షల రూపాయలను చేనేత కార్మికులకు రుణమాఫీ కింద మొత్తం 20 లక్షల 72 వేల రూపాయలకు చెక్కును చేనేత కార్మికులకు అడిషనల్ కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల ప్రత్యేక అధికారి కిరణ్ ,ఎంపీడీవో రవీంద్రనాథ్,తహసిల్దార్ సత్యనారాయణ స్వామి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటరాజు బాబు, ఏపిఎమ్ రాజన్న, మహదేవపూర్ సర్పంచ్ హసీనా భాను , మాజీ ఎంపీపీ రాణిబాయి , వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, గ్రామైక్య సంఘాలు, వివిధ పథకాల లబ్ధిదారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు మండల స్థాయి సమావేశం విజయవంతం

**గోవిందరావుపేట, ఏప్రిల్ 16( డి డి 9 వార్త)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యచరణ విజయవంతం కొరకు గోవిందరావుపేట మండలంలోని రైతు వేదికలో మండల స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి బి. జయరాజ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల సమాఖ్య సభ్యులు, అలాగే వివిధ శాఖల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. లబ్ధిదారులు తమ అభిప్రాయాలను, సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పథకాలపై స్పందించారు.సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ తమ విభాగాల ద్వారా సాధించిన ప్రగతిని నివేదికల రూపంలో వివరించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్.కె. తాజుద్దీన్ రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ, వాహనదారులు మరియు ప్రజలు జాగ్రత్తలు పాటించి ప్రమాదాలకు అవకాశం ఇవ్వకూడదని హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎం. మమత, తహసీల్దార్ ఎన్. సృజన్ కుమార్, వ్యవసాయ అధికారి కె. జితేందర్ రెడ్డి, విద్యాశాఖ అధికారి గొంది దివాకర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు.ఏప్రిల్ 16 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలం ఆదర్శ్ నగర్ ప్రాంతంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నిర్మించిన నూతన ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు .ఈ సందర్భంగా లబ్ధిదారు కల్లూరి పద్మ గారికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలియజేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలు పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎమ్మెల్యే పాయం పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అధికారులు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఏఈ సంతోష్, ఏఈ పావని, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, మాజీ సర్పంచ్ దొబ్బల వెంకటప్పయ్య, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస రెడ్డి, గణేష్ రెడ్డి, రామ్ రెడ్డి, బానోత్ లక్ష్మణ్, కురం రవి, తిరుమలేష్, వేముల స్వరూప, గోగినేని వరలక్ష్మి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి మంత్రి సీతక్క లీగల్ నోటీస్ పంపించడాన్ని తీవ్రంగా ఖండించిన ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి

- **ఎలాంటి అవినీతి జరగనప్పుడు ఎందుకు అంత భయపడుతున్నారు**
- **ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ పార్టీ మీద మీరు చేసిన అసత్య ఆరోపణల సంగతేంటి**
- **తెలంగాణ రాష్ట్రం కోసం 14 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసిన కెసిఆర్ గారికి నోటీస్ లు ఇవ్వడం మీ మూర్ఖత్వానికి నిదర్శనం**
- **ఆకాశం మీద ఉమ్మితే తిరిగి ఆది తన మీదే పడుతుంది అని మంత్రి సీతక్క తెలుసుకోవాలి**

**డి డి 9 వార్త ములుగు టౌన్**

అంగన్వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోలు విషయంలో కుంభకోణాన్ని బయటపెట్టిన నేపథ్యంలో మంత్రి సీతక్క మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి నోటీస్ లు పంపించడం తన మూర్ఖత్వానికి నిదర్శనం ఫోన్ల కొనుగోలు విషయం లో అవినీతి జరగనప్పుడు భాజప్త విచారణ జరిపించాల్సింది పొయ్యి ప్రశ్నించిన వారికి నోటీసులు ఇవ్వడం ఏంటి అని ఆమె ప్రశ్నించారు గతం లో ప్రతిపక్షం లో ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద ప్రగతి భవన్ మీద ఇదే సీతక్క గారు అసత్య ఆరోపణలు ఎన్నో చేశారు అయిన ఏనాడు నోటీస్ లు ఇవ్వలేదు భాజప్త తప్పు జరిగితే ఎంక్వైరీ చెయ్యమన్నారు తప్ప అంగన్వాడిలకి 5G ఫోన్లు ఇస్తున్నాం అని ప్రచారం చేసి 4G మొబైల్ ఫోన్లు ఇచ్చింది వాస్తవం కదా సీతక్క శామ్సంగ్ గాలక్సీ A06 మోడల్ ఫోన్ మార్కెట్ రేట్ కి మద్యలో భారీ వ్యత్యాసం ఏంటి అని ఆమె ప్రశ్నించారు అధికారంలోకి వచ్చిన మొదటి నుండి ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన



హామీల మీద కాకుండా కేసీఆర్ గారి ప్రతిష్ట ఎలాగైనా దెబ్బ తీయాలని చూస్తుంది అని అన్నారు ఆకాశం మీద ఉమ్మితే తిరిగి ఆది తన మీదే పడుతుంది అని బడే నాగజ్యోతి అన్నారు

# అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ అక్రమాలపై ఉక్కుపాదం ఎప్పుడెప్పుడు?

- **సెక్రటరీ ఆదేశాలున్నా డీఈవో నిర్లక్ష్యం ఎందుకు?**
- **నోటీసులకే పరిమితమా చర్యలుండవా?**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 16 డిడి 9 వార్త**

గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ కిస్మత్‌పూర్‌లో కొనసాగుతున్న అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ అక్రమాల వ్యవహారం రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తుండగా,సంబంధిత విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య ధోరణి తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.నిబంధనలు బహిరంగంగా ఉల్లంఘిస్తున్నప్పటికీ,వాటిపై చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజిపేట రమేష్ గౌడ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం గురువారం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయాన్ని ఆశ్రయించి, అడిషనల్ డైరెక్టర్ లింగయ్యకి వినతిపత్రం సమర్పించింది.

ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ..అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ అక్రమాలను ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. 8వ తరగతి వరకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ ,10వ తరగతి వరకు తరగతులు నిర్వహించడం,సీబీఎస్ఈ పేరుతో తల్లిదండ్రులను మోసం చేయడం వంటి తీవ్ర ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఈ అంశాలపై విద్యాశాఖ సెక్రటరీ స్వయంగా స్పందించి,తక్షణ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ కార్యాలయానికి ఆదేశాలు జారీ చేసినప్పటికీ,అవి అమలు దశలోనే నిలిచిపోయాయని పేర్కొన్నారు.గండిపేట ఎంఈఓ ఫిబ్రవరి 26న ఫైనల్ షోకాజ్ నోటీసు (Lr. No. 211/జీడిపిటి/2026) జారీ చేసినప్పటికీ,ఇప్పటి వరకు ఆ పాఠశాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హమని రమేష్ గౌడ్ అన్నారు.నెలలు గడుస్తున్నా రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి స్పందించకపోవడం వెనుక గల కారణాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, “నోటీసులు ఇచ్చి ఫైల్స్ మూసివేయడమేనా.? లేక ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారా.? అని ఆయన ప్రశ్నించారు.మీడియా సంస్థలు సాక్ష్యాధారాలతో కథనాలు ప్రచురించినప్పటికీ, జిల్లా విద్యాశాఖ యంత్రాంగం స్పందించకపోవడం వైఫల్యంగా అభివర్ణించారు.



ఇదిలా ఉండగా,అడిషనల్ డైరెక్టర్ లింగయ్య స్పందిస్తూ, సెక్రటరీ ఆదేశాలు తమకు అందాయని ధృవీకరించారు. అక్షర స్కూల్ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి, నివేదిక ఆధారంగా తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అయితే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుంటే,ఈ హామీలు అమలు దశలోకి వస్తాయా అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది. నిబంధనలు అతిక్రమించిన అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపును రద్దు చేసి, బోర్డులను తొలగించి, భవనాన్ని సీజ్ చేయాలని ఆయన స్పష్టంగా డిమాండ్ చేశారు.లేనిపక్షంలో డైరెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో రైతులకు ఎఫ్‌పీఓ పథకంపై అవగాహన

- **10 గుంటల పైగా భూమి ఉన్న రైతులకు సభ్యత్వ అవకాశం**
- **రైతు చెల్లించిన మొత్తానికి ప్రభుత్వం అదనపు సహాయం**
- **సబ్సిడీలు, లోన్లు, యంత్రాలు- ఎఫ్‌పీఓ ద్వారా ప్రయోజనాలు**



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 16 (డిడి9 వార్త):**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) మేడిపల్లి అధికారులు ఈ రోజు జనగామ గ్రామంలో రైతులకు ఎఫ్‌పీఓ (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్) పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామల రమేష్ ఆధ్వర్యంలో జరిగింది.

ఎఫ్‌పీఓ పథకం కింద 10 గుంటల పైగా వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు రూ.2330 చెల్లించి సభ్యత్వం పొందవచ్చని అధికారులు తెలిపారు. రైతు చెల్లించిన రూ.2000కు ప్రభుత్వం మరో రూ.2000 జతచేసి మొత్తం రూ.4000 రైతు ఖాతాలో జమ చేయబడుతుందని వివరించారు.

ఈ పథకం ద్వారా రైతులకు సబ్సిడీ విత్తనాలు, కెమికల్స్, వ్యవసాయ యంత్రాలు, సేంద్రియ ఎరువుల తయారీ, విత్తనోత్పత్తి వంటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే పంటల ద్వారా వచ్చే లాభాలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయబడతాయని చెప్పారు.

ఎఫ్‌పీఓలో సభ్యత్వం పొందిన రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ లోన్లలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీకాంత్, సీఈఓ వి. రమేష్, పీఏసీఎస్ సిబ్బంది వెంకటరమణ, కల్పనా, రాజకుమారి, క్రాంతికుమార్ పాల్గొన్నారు. అలాగే గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ఎఫ్‌పీఓ పథకంలో సభ్యత్వం నమోదు చేసుకున్నారు.

# ఆలయాల పునరుద్ధరణపై సమీక్ష

**భూపాలపల్లి ఏప్రిల్ 16 ( డిడి 9వార్త )**

దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు గురువారం నాడు కాళేశ్వరం త్రివేణి విశ్రాంతి భవనంలో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి

గర్భాలయం, శుభానంద దేవి అమ్మవారు ఆలయాల పునరుద్ధరణ, పున ప్రతిష్ట

ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 20 న ఆలయ పున ప్రతిష్ట పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నందున శిలాఫలకం, భూమి పూజ పనులకు ఏర్పాట్లు చేయాలని దేవాదాయ ఈఓ ను ఆదేశించారు. అనంతరం కమిషనర్ హనుమంతరావు కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శుభానంద దేవిని,సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ అభివృద్ధికి చేపట్టనున్న పనులను ఆర్కిటెక్చర్ సూర్యనారాయణ వివరించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ధార్మిక సలహాదారు గోవింద హరి, ఈఓ మహేష్, దేవాలయ చైర్మన్ మోహన్ శర్మ, సర్పంచ్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పర్ణశాల ఆలయాన్ని సందర్శించిన కార్యనిర్వహణ అధికారి దామోదర్ రావు

**ఏప్రిల్ 16 డీడీ 9 వార్త దుమ్ముగూడెం**

సీతారామచంద్రస్వామి దేవస్థానం భద్రాచలానికి అనుసంధానమైనటువంటి పర్ణశాల దేవస్థానాన్ని గురువారం నాడు భద్రాచలం ఈవో దామోదర్ రావు పరిశీలించారు. ఆలయం నందు జరుగుతున్న వివిధ పనులను పర్యవేక్షించి సంబంధిత కాంట్రాక్టర్ తో చర్చించి అట్టి పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఎండ తీవ్రత ను దృష్టిలో ఉంచుకొని తాత్కాలిక షెడ్లను గాని లేదా వేరే ఏర్పాట్లుగాని చేయాలని సూచించారు. అలాగే వచ్చే సంవత్సరం రాబోయే పుష్కరాలకు దేవస్థానం తరపున భక్తులకు కల్పించే సౌకర్యాల విషయంపై పర్యవేక్షించారు వసతి గదులు టాయిలెట్ బ్లాకులకు సంబంధించిన అంశాలను చర్చించి వాటికి అయ్యే అంచనాలను తయారుచేసి నివేదిక ఇవ్వవలసిందిగా దేవస్థానం ఇఇ ఆదేశించారు



# రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా మణుగూరులో డ్రైవర్ లకు కంటి పరీక్షలు..

- **సురక్షిత ప్రయాణమే లక్ష్యమన్న డీఎస్పీ రవీందర్ రెడ్డి..**

**మణుగూరు.ఏప్రిల్ 16 (డి డి 9వార్త)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా గురువారం నాడు పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ నందు మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి పట్టణంలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు.ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, అతివేగం పనికిరాదని వారికి సూచించారు.అనంతరం ఆటో డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన కంటి పరీక్షా శిబిరాన్ని డీఎస్పీ రవీందర్ రెడ్డి ప్రారంభించారు. మణుగూరు పట్టణ పరిధిలోని డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకున్నారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి, సిఐ లు నాగబాబు, అశోక్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.







## మణుగూరు రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో

# కళ్యాణ మండపం నిర్మాణం..

- **భూమిపూజకు స్థానిక ఎమ్మెల్యే ను ఆహ్వానించిన సమాఖ్య పెద్దలు.**

**మణుగూరు.ఏప్రిల్ 16 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,మణుగూరు మండల రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య వారి ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని రైల్వే స్టేషన్ రోడ్డు తోగ్గుడెం వద్ద నూతనంగా నిర్మించనున్న రెడ్డీస్ కళ్యాణ మండపం భూమి పూజ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని రెడ్డి సంక్షేమ సమాఖ్య పెద్దలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను మర్యాద పూర్వకంగా కలసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. రెడ్డీస్ కళ్యాణ మండపం నిర్మాణం స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య పెద్దలు, ప్రముఖులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వడగండ్ల వాన నష్టం – రైతులకు నష్టపరిహారం డిమాండ్

**ఏప్రిల్ 20,21న ములుగులో రిలే నిరాహార దీక్షలు**

గోవిందరావుపేట, ఏప్రిల్ 16(డి డి 9 వార్త)

వడగండ్ల వానతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20, 21 తేదీల్లో ములుగు జిల్లా కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు తెలంగాణ రైతు సంఘం నేతలు ప్రకటించారు. పసర గ్రామంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం ఎండి గఫూర్ పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, గత ఏడాది ఏప్రిల్ 7న కురిసిన భారీ వడగండ్ల వానలతో ములుగు జిల్లాలోని గోవిందరావుపేట, ఏటూరు నాగారం, మంగపేట మండలాల్లో రైతులు భారీ నష్టాలను చవిచూశారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.51 కోట్ల నష్టం జరిగినట్లు, అందులో ములుగు జిల్లాకు మాత్రమే రూ.5.73 కోట్ల నష్టం నమోదైనట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు నష్టపరిహారం జమ కాలేదని ఆయన విమర్శించారు. ఇప్పటికే రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించి, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించినా ప్రభుత్వం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న నాయకులు రైతుల సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ, ఈ నెల 20, 21 తేదీల్లో ములుగు జిల్లా కేంద్రంలో చేపట్టనున్న రిలే నిరాహార దీక్షలకు రైతులు భారీగా తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వాడకాపురం సారయ్య, గుండు రామస్వామి, తీగల ఆదిరెడ్డి, కాప కోటేశ్వరరావు, ఖ్యాతం సూర్యనారాయణ, గోవినేని రాంబాబు, ఏదుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ శాఖలో ఉద్యోగం సాధించిన కుమారి తేజస్వని..

- **అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన గాండ్ల సురేష్.**

**మణుగూరు.ఏప్రిల్ 16 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు బిఎస్ఎన్ఎల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్న భీముడి వెంకట్ రెడ్డి కుమార్తె భీముడి తేజస్విని ఇటీవల కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన "SSC CGL " పరీక్షల్లో జాతీయస్థాయిలో 2530 ర్యాంకు సాధించి కేంద్ర ప్రభుత్వ ఆదాయ పన్ను శాఖలో ఆఫీస్ సూపర్డెంట్ గా ఉద్యోగం సాధించింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సమితిసింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ కుమారి భీముడు తేజస్విని ని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు & శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో

సమితి సింగారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు AM చారీ, ఎండి యాకూబ్ అలీ పాల్గొన్నారు.

# సీబీఎస్సీ పదో తరగతి ఫలితాలలో పార్థసాయి అన్వేష్ ప్రతిభ

**బోనకల్,ఏప్రిల్ 16,(డీడీ9 వార్త):**



బోనకల్‌కు చెందిన కొణతాలపల్లి పార్థ సాయి అన్వేష్ సీబీఎస్సీ పదో తరగతి ఫలితాలలో మెరుగైన ప్రతిభ కనబర్చాడు.ఖమ్మంలోని హార్వెస్ట్ స్కూల్‌లో చదువుతున్న అతడు 500 మార్కులకు గాను 467 మార్కులు సాధించాడు.అన్వేష్ తల్లిదండ్రులు కొణతాలపల్లి నాగేశ్వరరావు, కృష్ణవేణి ఫలితాల అనంతరం ఆనందం వ్యక్తం చేసిన అన్వేష్, మంచి ఫలితాలు సాధించడంలో స్కూల్ యాజమాన్యం, తల్లిదండ్రుల సహకారం ఎంతో కీలకమని తెలిపాడు.విద్యార్థి సాధించిన విజయానికి తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు, బంధువులతో కలిసి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

**బోనకల్,ఏప్రిల్16,(డీడీ9 వార్త):**

మండలానికి చెందిన 12మందికి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి రామసహాయం సిఫార్సుతో మంజూరైన సుమారు 4,27500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తంబూరి దయాకర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు,అనంతరం దయాకర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రతి పేదవాడికి ప్రజా సంక్షేమ పథకాలు అందజేయటంలో ప్రజా ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు. లబ్ధిదారులు ఎంపీ రఘురాం రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనకల్ మండల నాయకులు భాగం నాగేశ్వరరావు పాల్గొన్నారు.





# మొక్కజొన్న రైతులకు అండగా నిలిచిన ఎర్రబెల్లి దయాకర్ రావు

- **లారీలు రాక మండుటెండలో రైతుల ఆవేదన**

**పాలకుర్తి ఏప్రిల్ 16(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సందర్శించారు మండుటెండను సైతం లెక్కచేయకుండా రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా రైతులు లారీలు సమయానికి రాకపోవడం బస్తాల కొరత వల్ల మొక్కజొన్న కొనుగోలు ఆలస్యం అవుతుందని ఎర్రబెల్లికి వివరించారు దీనిపై స్పందించిన ఆయన జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి తక్షణమే లారీలు ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు రైతుల వద్ద నుండి మొక్కజొన్న కొనుగోలు ఎందుకు ఆలస్యంగా జరుగుతోందని ప్రశ్నించిన ఎర్రబెల్లి, వారం రోజుల్లో కొనుగోలు పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేదంటే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు రైతు బంధు, విద్యుత్ సరఫరా, నీటి సమస్యలపై ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు కాలేదని అన్నారు కేసీఆర్ పాలనలో రైతులకు 24 గంటల విద్యుత్, రైతు బంధు, రైతు భీమా వంటి పథకాల ద్వారా మేలు జరిగిందని, ప్రతి గింజను కొనుగోలు చేసిన ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు

# మండు వేసవిలో గొంతులు ఎండుతున్నా పట్టించుకోరా...

- **సింగరేణి ప్రభావిత గ్రామాల ప్రజలపై సవతితల్లి ప్రేమ చూపిస్తున్న అధికారులు..**
- **ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ.**

**మణుగూరు.ఏప్రిల్ 16 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు. తీవ్ర ఎండల కారణంగా సింగరేణి కాలరీస్ ప్రభావిత గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ ఆరోపించారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభావిత ప్రాంతాలకు సరైన మంచినీటి సరఫరా చేయడంలో సింగరేణి అధికారులు, సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆమె మండిపడ్డారు.



ప్రస్తుతం ఎండలు మండిపడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రమైందని, కానీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు. సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు, సూపర్వైజర్లు ఏ రోజు ఫోన్ చేసినా స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. ప్రజల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ఫోన్ కాల్‌స్‌కు స్పందించకుండా తప్పించుకుంటున్నారని ఆరోపించారు.

సింగరేణి డైరెక్టర్ గౌతమ్ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం మధ్యాహ్నం సమయంలో అధికారులకు అందుబాటులో ఉండాల్సి ఉన్నా, మణుగూరులో ఆ ఆదేశాలు అమలులో లేవని ఆమె పేర్కొన్నారు. ప్రైవేట్ నంబర్ల నుంచి కాల్స్ వస్తే లిఫ్ట్ చేయడం లేదని సివిల్ డీజీఎం పై తగు చర్యలు తీసుకోవాలనీ, ప్రజా సమస్యలపై నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని ఆమె అన్నారు. ఈ పరిస్థితిపై త్వరలోనే సింగరేణి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్, డైరెక్టర్లకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తానని పాల్వంచ దుర్గ తెలిపారు. ప్రజలకు తక్షణమే మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.





# ములుగుమార్కెట్ కమిటి చైర్మెన్ సేవలు ఎంతో గొప్పవి..!!

- **మిషన్ సాయంతో బోల్తాపడిన డిడి ఎం తొలగింపు,,,**
- **గాయపడిన డ్రైవర్ ను ఆసుపత్రికి తరలింపు,,,,**
- **ట్రాఫిక్ జామ్ లేకుండా క్లియర్ న్స్ చేసెను,,**
- **ములుగువెల్తున్న చైర్మెన్ రేగకల్యాణి ఆగి సేవలందించె,,,**
- **తాడ్వాయి ఎస్సై జగదీష్ సైతం దర్యాప్తుచేసె,,**

**ఏటూరునాగారం క్రైం డి డి 9వార్త ఏఫ్రిల్ 16**

కొండపర్తిసమీపంలొ డి సి ఎం బోల్తాపడి ట్రాఫిక్ జామ్ అయిది ములుగు వెల్తున్న మార్కెట్ కమిటి చైర్మెన్ రేగకళ్యాణి సంఘటన వద్ద ఆగారు వెంటనె స్పందించి తాడ్వాయి ఎస్సైకి సమాచారం తెలిపారు వెంటనె జె సి పి సాయంతొ రోడ్డుపై పడిన దాన్యం బస్తాలను,,బోల్తాపడిన డి సి ఎం ను మిషన్ సాయంతొ తొలగించారు అప్పటిదాక పస్రానుంచి ఏటూరునాగారం వెల్లె బస్సులు,ఇతరవాహనాలు,,తాడ్వాయివైపు నుంచి హన్మకొండకు వెల్లెవాహనాలు కొండపర్తి వద్ద అడవిలొ చిక్కుబడ్డాయి జె సి పి సాయంతొ సెవలను అందించడం రోడ్డు క్లియర్ అయింది వాహనాలు యథావిధిగక సాగాయి,,

**డ్రైవర్ ఆసుపత్రికి తరలింపు**

గాయపడిన డ్రైవర్ ను ఆసుపత్రికి తరలించారు, డి సి ఎం బోల్తాపడిన సంఘటనలొ డ్రావర్ గాయపడ్డాడు,అంబులెన్స్ లొ తరలించివైద్యం అంది చెను,, కొండపర్తి తాడ్వాయి మద్యలొ ఇసుకలారీలు,,ఎఇతరవాహనాలు బోల్తాపడినా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది గత ఏడాది ఇదే ఏఫ్రిల్ లొ సీతక్కవరంగ్ ప్రయణిస్తున్న క్రమంలొ జలగలంచ వద్ద వాహనం బోల్తా పడింది ట్రాఫ్క్ జామ్ కాకుండా రాత్రి అయి నప్పటికి అధికారులకు,పోలీ సులకు తెలిపి క్లీయర్ చేయించారు అదేవిధంగా ఇప్పుడు మార్కెట్ కమిటి చైర్మెన్ రేగకల్యాణి ఆదుకున్నారు పోలీసులు యువకులు ఉన్నారు, రోడ్డు ఇరుకుగా ఉండటం మూలంగా ఈప్రమాదాలు చోటు చేసుకుంటున్నవి,

# కొత్తూరుకు కొత్త అసెంబ్లీ?

- మారనున్న రంగారెడ్డి రాజకీయ సమీకరణాలు!
- పాత కోటలకు బీటలు!

కొత్తూరు 16 ఏప్రిల్ డి డి 9 వార్తా ప్రతినిధి

రంగారెడ్డి జిల్లాలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోనున్నాయనే సంకేతాలు స్పష్టమవుతున్నాయి.కేంద్ర స్థాయిలో చేపట్టబోయే డీలిమిటేషన్ ప్రక్రియతో జిల్లాలోని ప్రస్తుత నియోజకవర్గాల రూపురేఖలు తారుమారు కావడం ఖాయం అన్న అభిప్రాయం బలపడుతోంది.ముఖ్యంగా షాద్‌నగర్ పరిధిలో రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారబోతుందన్న చర్చ జోరందుకుంది.




**కొత్తూరు ఎంట్రీతో సమీకరణాలు తారుమారు**

జిల్లాలోని అతిపెద్ద పారిశ్రామిక కేంద్రంగా ఎదిగిన కొత్తూరు... ఇప్పుడు రాజకీయంగా కూడా కీలక కేంద్రంగా అవతరించే సూచనలు కనిపిస్తున్నాయి. తాజా అంచనాల ప్రకారం కొత్తూరు ప్రత్యేక శాసనసభ నియోజకవర్గంగా రూపుదిద్దుకునే అవకాశం ఉందని సమాచారం. ఇది జరిగితే ప్రస్తుతం ఉన్న నాయకుల బలాబలాలు పూర్తిగా మారిపోవడం ఖాయం.

**మహేశ్వరం కుదేలవుతుందా?**

ప్రస్తుతం ప్రభావవంతమైన నియోజకవర్గంగా ఉన్న మహేశ్వరం నుంచి పలు గ్రామాలు వేరుచేసి కొత్తూరు నియోజకవర్గంలో విలీనం చేసే ప్రతిపాదన చర్చనీయాంశమైంది. అమీర్‌పేట్‌తో పాటు దాని పరిసర మండలాలు కొత్తూరు వైపు మళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇది మహేశ్వరం రాజకీయ సమీకరణాలను బలహీనపరుస్తుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

**కొత్త నియోజకవర్గాల వరద**

జనాభా ప్రాతిపదికన జిల్లాలో మరిన్ని కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. గచ్చిబౌలి, నార్సింగి, శంషాబాద్, మణికొండ, మియాపూర్ వంటి వేగంగా అభివృద్ధి చెందిన ప్రాంతాలు ప్రత్యేక నియోజకవర్గాలుగా మారే దిశగా చర్చలు జరుగుతున్నాయి. ఇది నగర పరిసర ప్రాంతాల్లో రాజకీయ పోటీని మరింత ఉత్కంఠభరితంగా మార్చనుంది.

**షాద్‌నగర్ రాజకీయాలకు షాక్**

ఇప్పటివరకు స్థిరంగా ఉన్న షాద్‌నగర్ రాజకీయాలు కూడా ఈ మార్పులతో కుదేలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఓటర్ల సమీకరణాలు మారిపోవడం, కొత్త నాయకులకు అవకాశాలు రావడం, పాత నేతలు తమ స్థావరాలను కోల్పోవడం వంటి పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది.

**ఎవరికి లాభం?ఎవరికి నష్టం?**

డీలిమిటేషన్ తర్వాత కొత్త నాయకులు రంగంలోకి రావడం ఖాయం. అయితే ప్రస్తుత శక్తివంతమైన నేతలకు ఇది పెద్ద సవాలుగా మారే అవకాశముంది. కొత్తూరు నియోజకవర్గం ఎవరికి వరమవుతుందో, ఎవరికి శాపమవుతుందో అన్నది ఆసక్తికరంగా మారింది. మొత్తంగా...డీలిమిటేషన్ కేవలం సరిహద్దుల మార్పు కాదు... రంగారెడ్డి రాజకీయ భవిష్యత్తును తిరగరాయబోయే శక్తిగా మారుతోంది.



## వేసంగి వరి కోతలకు శ్రీకారం – గ్రామాలలో రైతుల సందడి

గోవిందరావుపేట, ఏప్రిల్ 16 (డి డి 9 వార్త)

మండలంలోని పలు గ్రామాల్లో వేసంగి వరి కోతలు ప్రారంభమయ్యాయి. పండిన బంగారు వరి పొలాల్లో హార్వెస్టర్ యంత్రాల మోత వినిపిస్తూ రైతులు కోత పనుల్లో నిమగ్నమయ్యారు. అనుకూల వాతావరణం ఉండటంతో ఈసారి దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని రైతులు తెలిపారు. ప్రస్తుతం యాంత్రీకరణ పెరగడంతో కోత పనులు వేగంగా పూర్తవుతున్నాయి. ఒకప్పుడు చేతి పనులతో రోజుల తరబడి సాగిన కోతలు, ఇప్పుడు యంత్రాల సహాయంతో తక్కువ సమయంలోనే పూర్తవుతున్నాయి. దీంతో ఖర్చులు తగ్గడమే కాకుండా, సమయపాలన కూడా సాధ్యమవుతోంది. మండలంలో వరి కోతలతో గ్రామీణ ప్రాంతాల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. రైతులు పంట దిగుబడిపై ఆశాభావం వ్యక్తం చేస్తూ, సరైన ధరలు లభించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# నూతన రేషన్ షాప్ ఏర్పాటుకై వినతి పత్రం

- టీడీపీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ

బోనకల్,ఏప్రిల్ 16,(డీడీ9 వార్త):

బోనకల్ గ్రామపంచాయతీలోని 12వ వార్డు ప్రజలు రావినూతల గ్రామపంచాయతీలోని 12వ వార్డు ప్రజలు రేషన్ బియ్యం కోసం సుమారు రెండు కిలోమీటర్ల వెళ్లవలసి వస్తుందని, సుమారు 600 జనాభా కలిగిన ఈ ప్రాంతంలో నూతన రేషన్ షాపు ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రావినూతల గ్రామంలోని 12వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, నూతన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని, మండల కేంద్రంలో నెలకొని ఉన్న రైల్వే ట్రాక్ అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, బస్టాండ్ బస్సులు వచ్చేల చర్యలు తీసుకోవాలని, అధికారులను కోరారు.ఈ కార్యక్రమం లో డీసీసీబీ మాజీ డైరెక్టర్ భోజడ్ల అప్పారావు, నారాయణ పురం వైస్ సర్పంచ్ కరివేద కనక రావు లు అధికారులకు వినతిపత్రం అందచేశారు.





## శంషాబాద్ డివిజన్‌లకు బీఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాచమల్ల జయసింహ నియామకం

- పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి
- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

రాజేంద్రనగర్ ఏప్రిల్ 16 డి డి 9 వార్త

రానున్న ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ళ కార్తిక్ రెడ్డి అన్నారు. జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ పరిధిలోని 118 శంషాబాద్, 119 కొత్వాల్ గూడ డివిజన్లకు బీఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా తొండుపల్లి గ్రామానికి చెందిన రాచమల్ల జయసింహను నియమించారు. నియామక పత్రాన్ని అందజేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,పట్లోళ్ల కార్తిక్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. అధికార పార్టీ అరాచకాలు ఎప్పటికప్పుడు ఎండగట్టాలనీ కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాచమల్ల జయసింహ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ గులాబీ బాస్ కేసీఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సహకరించిన సహచర నాయకులందరికీ అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో రెండు డివిజన్లలో పార్టీని మరింత బలోపేతం చేసి,కార్యకర్తలను సమన్వయం చేస్తూ,ప్రజలకు చేరువయ్యే విధంగా పని చేస్తానని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి కార్తిక్ రెడ్డి నాయకత్వంలో కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్వాల్ గూడ డివిజన్ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్, శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి, జిహెచ్ఎంసి కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి,మహిళ అధ్యక్షురాలు మడపతి పరమేశ్వరి,ప్రధాన కార్యదర్శి రాజేందర్,ప్యాక్ చైర్మన్ బురుకుంట సతీష్,రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్,తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్....

- రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

గోవిందరావుపేట,ఏప్రిల్ 16 (డి డి 9 వార్త)

మండలంలోని చల్వాయి గ్రామంలో గురువారం రామాంజలి వివో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చల్వాయి సర్పంచ్ మేకల రాధా సుదర్శన్ ప్రారంభించారు. రవి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ సూచించారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ నిబంధనకు అనుగుణంగా రైతులు ధాన్యాన్ని తీసుకురావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్రెడ్డి మధుసూదన్ రెడ్డి ఏపీఎం సీతారామయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి మాజీ ఎంపిటిసి గుండెబోయిన నాగలక్ష్మి, రామాంజలి వివో అధ్యక్షురాలు నర్రా విజయలక్ష్మి, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.






## ప్రతి ఒక్కరు సురక్షితంగా ఉండాలన్నదే 'అరైవ్ అలైవ్' లక్ష్యం

- సిసిఆర్‌బి ఏసిపి సైదయ్య

బోనకల్,ఏప్రిల్16,(డీడీ9 వార్త):

మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో 'అరైవ్ అలైవ్' ప్రచార కార్యక్రమం నిర్వహించామని ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిసిఆర్‌బి ఏసిపి సైదయ్య,గ్రామ సర్పంచ్ అనుమోలు చంద్రకళ హాజరయ్యారు,ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రహదారి భద్రతపై గ్రామ ప్రజలకు,యువతకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా సిసిఆర్‌బి ఏసిపి మాట్లాడుతు దేశవ్యాప్తంగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రతి ఒక్కరు భాద్యతయుతంగా వ్యవహరించాలన్నారు.రాష్ట్రంలో రోడ్డు మరణాలను తగ్గించడంలో అరైవ్ అలైవ్ ప్రభావం చూపుతోందన్నారు.హెల్మెట్ వినియోగం,అన్ని సీట్లలో సీట్ బెల్ట్ తప్పనిసరి చేయడం,డ్రైవింగ్ సమయంలో అలసట,దృష్టి చెదరింపులను నివారించడం కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శివశంకర్,ఉప సర్పంచ్, పెద్దలు,యువత,మహిళలు హాజరయ్యారు.అనంతరం పలువురికి ద్విచక్ర వాహన యజమానులకు హెల్మెట్లను పంపిణీ చేశారు.